www.aksharadarbar.com
మంగళవారం 10, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :187 | పేజీలు : 05 | వెల : 05

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్

- ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ధి చేస్తున్నాం
- దేశాభివృద్ధిలో రాష్ట్రం కీలక భూమిక
- రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి
- రాష్ట్రాల పన్నుల వాటాను 41 నుంచి 50 శాతానికి పెంచాలి
- 16వ ఆర్థిక సంఘం భేటీలో సీఎం రేవంత్ సూచన

03

అక్రమార్కుల్లో దడ !

- రంగంలోకి ప్రత్యేకంగా నిఘా బృందాలు
- అంతర్గత వ్యవహారాలపై ఆరా
- సచివాలయం నుంచి కలెక్టరేట్ల దాకా..

ఇంటెలిజెన్స్ వ్యవస్థను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

ప్రతి శాఖకూ ప్రత్యేకాధికారి నియామకం..

డిపార్ట్‌మెంట్ల వారీగా కూపీ లాగుతున్న వైనం

అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు..

ప్రభుత్వ శాఖలపై డేగకన్ను

నెలరోజులుగా కొనసాగుతున్న ప్రక్రియ ..!

అవినీతి రహిత పాలనపై సర్కార్ ప్రత్యేక దృష్టి

03

తెలంగాణలో అవినీతి రహిత పాలనపై సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఇంటెలిజెన్స్ వ్యవస్థను రంగంలోకి దింపడమేగాక ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కోశాఖకు ఒక్కో ఇంటెలిజెన్స్ అధికారిని నియమించిన ఆయన.. ప్రభుత్వశాఖల్లో అంతర్గతంగా జరుగుతున్న వ్యవహారాలను పసిగట్టే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారు. ఆయా శాఖల్లో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలపై నిఘా వ్యవస్థ కూపీ లాగుతున్నట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు.. ప్రభుత్వ విధానాల అమలు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనితీరు, అవినీతిఅక్రమాలు, అందుకు కారకులు, ఉన్నతస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై ఇంటెలిజెన్స్ సమాచారం సేకరిస్తున్నది. నెలరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా గుట్టుచప్పుడు కాకుండా నిఘా వ్యవస్థ తన పని చేసుకుపోతున్నది. పాలనపై పూర్తిగా పట్టు పెంచుకోవడంతో పాటు డేగకన్ను నిఘా ద్వారా తమ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు దూరంగా ఉంటుందనే సంకేతాలను ప్రజల్లోకి బలంగా పంపేందుకు రేవంత్ సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది. ఈ అంశం తాజాగా ప్రభుత్వ శాఖల్లో అంతర్గతంగా హాట్ టాపిక్ అవుతోంది. ప్రభుత్వ శాఖలపై ఇంటెలిజెన్స్ దృష్టి సారించడంతో అవినీతి అధికారుల్లో వణుకు మొదలైందనే టాక్ వినిపిస్తోంది.

- అక్షరదర్బార్, హైదరాబాద్

వ్యభిచార ముఠా గుట్టురట్టు

- గోపాలపురంలో ఇల్లు అద్దెకు తీసుకొని దందా
- ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రప్పించి రొంపిలోకి..

టాస్క్ ఫోర్స్, కేయుసీ పోలీసుల దాడి..

నిర్వాహకురాలితోపాటు విటుడి అరెస్ట్ ..

03

అత్యంత విషమం..

- వెంటిలేటర్‌పైనే సీతారాం ఏచూరికి చికిత్స
- సీపీఎం పొలిట్ బ్యూరో ప్రకటన

03

ఆక్రమణల అశోక్ బాబు !

- కేయూ భూములు కబ్జా చేశాడని అసిస్టెంట్ రిజిస్ట్రార్‌పై ఫిర్యాదులు
- సర్వే నంబర్ 229లో అక్రమంగా ఇల్లు కట్టుకున్నాడని విద్యార్థి సంఘాలతోపాటు అకుట్ బాధ్యుల ఆరోపణలు
- అసిస్టెంట్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలని పలుమార్లు ప్రభుత్వానికి వినతులు
- ల్యాండ్ కమిటీ నుంచి ఏఆర్‌ను తొలగించిన పాలకమండలి..
- భూ కబ్జాదారులకు మద్దతు పలుకుతున్నారని అప్పటి వీసీపై కూడా ఫిర్యాదులు
- ఉన్నతాధికారుల ఆదేశాలతో రంగంలోకి విజిలెన్స్ అధికారులు
- రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో భూముల పరిశీలన
- విజిలెన్స్ రాకతో భూఆక్రమణదారుల గుండెల్లో గుబులు

03

కాకతీయ యూనివర్సిటీ భూములను చెరబట్టిన కబ్జాదారుల గుండెల్లో గుబులు మొదలయింది. కేయూలో భూఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ తోపాటు రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగం అధికారులు కేయూ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్సిటీకి సర్వే నెంబర్ 229లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబుతోపాటు మరికొందరు ఇండ్లు కట్టుకొని భూకబ్జాలకు పాల్పడుతున్నారని గతంలో విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి, కేయూ అధికారులకు ఫిర్యాదు చేశారు. కేయూ టీచర్స్ అసోసియేషన్ (అకుట్) బాధ్యులు కూడా కేయూ భూములు కాపాడాలని, భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి వీసీ వాకాటి కరుణకు ఫిర్యాదు చేశారు. - అక్షరదర్బార్, హనుమకొండ

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అక్రమార్కుల్లో దడ !

- ప్రభుత్వ శాఖలపై డేగకన్ను
- రంగంలోకి ప్రత్యేకంగా నిఘా బృందాలు
- అంతర్గత వ్యవహారాలపై ఆరా
- సచివాలయం నుంచి కలెక్టరేట్ల దాకా..
- ఇంటెలిజెన్స్ వ్యవస్థను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రతి శాఖకూ ప్రత్యేకాధికారి నియామకం..
- డిపార్ట్‌మెంట్ల వారీగా కూపీ లాగుతున్న వైనం
- నెలరోజులుగా కొనసాగుతున్న ప్రక్రియ ..!
- అవినీతి రహిత పాలనపై సర్కార్ ప్రత్యేక దృష్టి
- హైడ్రా చర్చలతో మైలేజీ పెరిగిందని భావన
- ఉన్నతస్థాయి ఉద్యోగ వర్గాల్లో హాట్ టాపిక్..
- అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు..

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో అవినీతి రహిత పాలనపై సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఇంటెలిజెన్స్ వ్యవస్థను రంగంలోకి దింపడమేగాక ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కోశాఖకు ఒక్కో ఇంటెలిజెన్స్ అధికారిని నియమించిన ఆయన.. ప్రభుత్వశాఖల్లో అంతర్గతంగా జరుగుతున్న వ్యవహారాలను పసిగట్టే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారు. ఆయా శాఖల్లో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలపై నిఘా వ్యవస్థ కూపీ లాగుతున్నట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు.. ప్రభుత్వ విధానాల అమలు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనితీరు, అవినీతిఅక్రమాలు, అందుకు కారకులు, ఉన్నతస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై ఇంటెలిజెన్స్ సమాచారం సేకరిస్తున్నది. నెలరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా గుట్టుచప్పుడు కాకుండా నిఘా వ్యవస్థ తన పని చేసుకుపోతున్నది. పాలనపై పూర్తిగా పట్టుపెంచుకోవడంతోపాటు డేగకన్ను నిఘా ద్వారా తమ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు దూరంగా ఉంటుందనే సంకేతాలను ప్రజల్లోకి బలంగా పంపేందుకు రేవంత్ సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది. ఈ అంశం తాజాగా ప్రభుత్వ శాఖల్లో అంతర్గతంగా హాట్ టాపిక్ అవుతోంది. ప్రభుత్వ శాఖలపై ఇంటెలిజెన్స్ దృష్టి సారించడంతో అవినీతి అధికారుల్లో వణుకు మొదలైందనే టాక్ వినిపిస్తోంది.

అవినీతి అధికారులే లక్ష్యంగా..

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రంగంలోకి దిగిన నిఘా అధికారులు చురుగ్గా సర్కారీ శాఖల్లో మఫ్టీల్లో తిరుగుతూ అవినీతి అధికారులను గుర్తించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ట్రాన్స్‌కో, పట్టణ, పురపాలక శాఖ, పౌరసరఫరాల శాఖ, ఆర్అండ్‌బీ, నీటిపారుదల శాఖ, గనులు భూగర్భవనరులు, పోలీస్, స్టాంపులురిజస్ట్రేషన్లు, రవాణా, రెవెన్యూ, ప్రజారోగ్యం, వైద్యఆరోగ్యశాఖ, సహకారశాఖ తదితర శాఖల్లో ఇంటెలిజెన్స్ అధికారులు విస్తృతంగా తిరిగినట్లు తెలిసింది. అక్రమాలకు పాల్పడే ఉద్యోగులు, అందుకు సహకరించే ఉన్నతస్థాయి హోదా గల అధికారులు, ఇందులో రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధుల పాత్ర ఏమైనా ఉందా తదితర అంశాల ప్రాతిపదికగా నిఘా విభాగం నెలరోజులుగా సమాచారం సేకరిస్తున్నట్లు సమాచారం.

జిల్లాలోని కార్యాలయాలపై నిఘా ...

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని సచివాలయంతో పాటు ఆయా శాఖల ప్రధాన హెచ్‌వోడీలు, జిల్లాల్లో కలెక్టరేట్లు, పోలీస్ ఎస్పీ, కమిషనర్ కార్యాలయాలపై నిఘా పెట్టారని తెలిసింది. ప్రభుత్వ పరిపాలన ప్రజల్లో నేరుగా వెళ్లేలా వాతావరణం సర్కారీ శాఖల్లో ఉందా, ఎవరైనా అడ్డుపడుతున్నారా ? ప్రభుత్వ విధానాలను అడ్డుకుంటూ చెడ్డపేరు తేచ్చేలా ఎవరైనా వ్యవహరిస్తున్నారా ? ఉంటే వారికి ఎవరు సహకరిస్తున్నారు ? హెచ్‌వోడీలకు సచివాలయంలోని లింకులేంటి ? తదితర అంశాలపై కూడా ఆరా తీస్తున్నారు. ఇప్పటికే అవినీతి అధికారుల జాబితాలతోపాటు ఆ దారిలో వెళుతున్న ఇతరులను గుర్తించి వారికి చెక్‌పెట్టే ఉద్దేశంతో సీఎం రేవంత్ ముందుకు సాగుతున్నారని తెలిసింది. ఇలాంటి వారందరిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ను వీలైనప్పుడల్లా ఇప్పటికే ప్రయోగిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

అందులో భాగంగానే హైడ్రా..

హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత విషయంలో ప్రజలు సానుకూలంగా స్పందించారనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. హైడ్రా ద్వారా మరిన్ని అక్రమ కట్టడాలు, చెరువుల ఆక్రమణలను తొలగించడం ద్వారా తమ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు వ్యతిరేకమనే సంకేతాలను ప్రజలకు పంపడమే లక్ష్యంగా సీఎం రేవంత్ ఇంటెలిజన్స్ వ్యవస్థను అప్రమత్తం చేస్తున్నట్టు తెలిసింది. అవినీతికి పాల్పడే ఒకరిద్దరి పెద్దచేపలను వలలో వేయడం, వారిపై కేసులు పెట్టడం చేయాలనీ, తద్వారా ప్రభుత్వ శాఖల్లో అవినీతి నిరోధించాలని సర్కారు భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే ఇటీవల రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌ను ఏసీబీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేసిందనే ప్రచారం ఉంది. అలాంటి వారిని మరికొందరిని పట్టుకుని శాఖలను సేవా కేంద్రాలుగా మలచాలనే భావన సర్కారులో ఉన్నట్టు సమాచారం. సచివాలయంలోని కార్యదర్శుల కార్యాలయాలపై కూడా నిఘా వ్యవస్థ కన్నేసిందనే ప్రచారం జరుగుతోంది.

వ్యభిచార ముఠా

గుట్టు రట్టు

- గోపాలపురంలో ఇల్లు అద్దెకు తీసుకొని దందా
- ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రప్పించి రొంపిలోకి..
- టాస్క్ ఫోర్స్, కేయూసీ పోలీసుల దాడి..
- నిర్వాహకురాలితోపాటు విటుడి అరెస్ట్ ..

అక్షరదర్బార్, హన్మకొండ: హనుమకొండ గోపాలపురంలోని ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళ, విటుడిని టాస్క్ ఫోర్స్, కేయుసీ పోలీసులు సంయుక్తంగా రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. గోపాలపురానికి చెందిన మహిళ ఇల్లు కిరాయికి తీసుకొని ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రప్పించి గత సంవత్సరం నుండి వ్యభిచారం చేయిస్తుంది. ఈక్రమంలోనే మానుకోట జిల్లా కందికొండ గ్రామానికి చెందిన వంగనూరి పవన్‌తో ఒప్పందం కుదిర్చి వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్, కేయూసీ పోలీసులు పట్టుకున్నారు. మహిళను కాపాడి నిర్వాహకురాలు తిమ్మాపురం లలితతోపాటు విటుడిని అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఏ.మధుసూదన్ తెలిపారు. ఎవరైనా మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇదే వృత్తిగా చేసుకొని వ్యభిచారం చేస్తూ పదేపదే దొరికితే పీడీ చట్టం అమలు చేస్తామని హెచ్చరించారు. హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు సీఐ సార్ల రాజు, ఆర్ ఎస్సై భాను ప్రకాష్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

ఎంజీఎం ఘటనలో దోషులను శిక్షించాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ : ఎంజీఎం దవాఖానలో మహిళా ఉద్యోగిపై దాడి ఘటనను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఖండించారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా ఉద్యోగి సుమలతపై దాడి చేసిన రాజమ్మ అనే మహిళ గతంలో ఎంజీఎంలో విధులు నిర్వహించినప్పటికీ తనపై ఉన్న అభియోగల వల్ల విధుల నుంచి తొలగించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇలాటి ఘటనలను ఉపేక్షించేది లేదని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్ మళ్ళీ వైద్యుల పట్ల కానీ, వైద్య సిబ్బంది పట్ల కానీ ఎవరైనా ఇలాంటి ఘటనలకు పాల్పడితే రౌడీ షీట్ కేసు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

పీవీ విజ్ఞాన కేంద్రం పనులను పూర్తి చేయాలి

- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య
- వంగరలో నిర్మాణ పనులు పరిశీలన
- అధికారులకు సలహాలు.. సూచనలు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించిన కలెక్టర్

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ: నూతనంగా నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆడిటోరియం, థియేటర్, సైన్స్ మ్యూజియం, గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్, క్రీడాస్థలం, విగ్రహాలు, తదితర పనులకు సంబంధించి అన్ని ఏర్పాట్లను నాణ్యతగా పూర్తిచేయాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం భీమదేవర పల్లి మండలం వంగరలోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా పనుల వివరాలను అధికారులను, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. పీవీ విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం వంగరలోని ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భీమదేవరపల్లిలోని కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ విద్యాసంస్థలోని తరగతి గదులు, కిచెన్, పాఠశాల ఆవరణను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా మంజూరైన నిధులతో చేపట్టిన గదుల మరమ్మతు, టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్తు పనులను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డీఈవో వాసంతి, డీఎంహెచ్వో డాక్టర్ లలితాదేవి, ఆర్డీవో వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తరగతుల ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారదా
- వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి తరగతుల ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి వైద్య కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాల నిర్వహణ, ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది, ఇతర మౌలిక వసతులు, పరికరాలు సమకూర్చుకొని ఈ విద్యా సంవత్సరం నుండి వైద్య తరగతులు, వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్ దాస్, డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, టీజీఎం ఐడీసీ ఈఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉపాధ్యాయులకు సూచించారు. నర్సంపేట పట్టణంలోని ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారదా

నర్సంపేట ఎంజేపీ పాఠశాలను తనిఖీ చేశారు.

కిశోర బాలికలచే ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయించాలి

అక్షర దర్బార్, నర్సంపేట : 15 నుండి 18 ఏళ్లలోపు బాలికలతో ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయాలని దుగ్గొండి ఎంపీడీఓ లెక్కల అరుంధతి అన్నారు. స్నేహ కార్యక్రమంలో బాలిక సంఘాల ఏర్పాటు కోసం దుగ్గొండి మండల కేంద్రంలోని ప్రశాంతి మండల సమాఖ్యలో మంగళవారం వివోఏలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. బాలికా సంఘాలతో ఆడ పిల్లలో ఆత్మ స్తైర్యాన్ని నింపాలని, 15 నుండి 18 ఏళ్లలోపు కౌమార దశ బాలికలకు వయసుతో పాటు శరీరంలో ఏర్పడే మార్పులు, ఆరోగ్య సమస్యలపై అవగాహనా కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్డిఏ ఈవో డ్వాక్ర పద్మజా, ఏపిఎం గుజ్జుల రాజ్ కుమార్, ఎంఎస్ అధ్యక్షురాలు లలిత, కోశాధికారి సావిత్రి, ఐసిడిఎస్ లీగల్ కో ఆర్డినటర్ జయరాణి, తరుణి కో ఆర్డినటర్ కవిత,హెల్త్ సూపర్ వైజర్ మనోజ పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఎంపీడీవో అరుంధతి

ఆటోలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

అక్షర దర్బార్, సంగెం : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సంగెంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరా మహిళా శక్తి శాంతి మహిళా సమైక్య ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కళావతి– నరహరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చోళ్ళేటి మాధవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నర్సంపేటలో దారుణం..

మాట వింటలేడని తమ్ముడిపై అన్న దాడి

అక్షర దర్బార్ నర్సంపేట: తమ్ముడిపై అన్న కత్తితో దాడి చేసిన ఘటన నర్సంపేటలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే తమ్ముడు తన మాట వినడం లేదని గొడవకు దిగిన అతడి అన్న క్షణికావేశంలో దాడి చేయడంతో తమ్ముడు తీవ్ర గాయాలపాలైన ఘటన పట్టణంలోని రాంనగర్ కాలనీలో మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. విశ్వసనీయ కథనం ప్రకారం... దొడ్డ దేవేందర్(22), దొడ్డ అమరేందర్ (18) ఇద్దరు అన్నదమ్ములు. కొన్ని నెలల కిందట వీరి తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందారు. చిన్న చిన్న పనులు చేసుకునే వీరిరువురు ప్రస్తుతం కలిసి ఉంటున్నారు. అమర్ మాట వినడం లేదని దేవేందర్ అతనితో గొడవకు దిగాడు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో క్షణికావేశంలో దేవేందర్ తన తమ్ముడైన అమర్ పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో అమర్ పొట్ట భాగంలో గాయమైంది. రక్తస్రావం ఎక్కువవుతుండటంతో నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమిస్తుండటంతో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

వరద బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

బాధితులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

అక్షర దర్బార్,తొర్రూరు: వరద బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోన వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల చిన్న నర్సయ్య ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రమాదవశాత్తు వరదలో కొట్టుకుపోయి మృతి చెందారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించడంతో మంగళవారం ఆ చెక్కును నరసయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు. వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని భరోసా ఇచ్చారు.

బిచ్యానాయక్ తండాలో ప్లెక్సీ కలకలం..

అక్షర దర్బార్,కేసముద్రం: మా ఊరి ప్రజలను తాగుబోతులను చేయకండి అంటూ ఓ ప్లెక్సీని ఏర్పాటు చేసిన ఘటన మంగళవారం కేసముద్రం మండలం బిచ్యానాయక్ తండాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... గ్రామంలో సర్పంచ్ గా లేదా వార్డ్ మెంబర్ గా పోటీ చేయాలని ఆసక్తి ఉన్నవారు ఎన్నికల్లో పోటి చేస్తే చేయండి కానీ ప్రజలకు తాగుడు, తినుడు, ఓటుకు నోటు వంటివి చేసి గ్రామ ప్రజలను తాగుబోతులుగా మార్చవద్దని అదే గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ప్లెక్సీని ఏర్పాటు చేశారు. అలాగే పోటీ చేసేవారు డబ్బులను అంతలా ఖర్చు చేయాలనుకుంటే గ్రామంలో మంచి పనికి ఉపయోగించాలని హితవు పలికారు. ఊరిని ఆగం చేయాలని చూస్తే ఏ మాత్రం సహించేది లేదని, ఆధారాలతో పోలీసులకు పట్టిస్తామని హెచ్చరించారు. ఈ ప్లెక్సీని చూసిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



తండాలో ఏర్పాటు చేసిన ప్లెక్సీ

తహసీల్దార్ కు సన్మానం

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండల నూతన తహసీల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కల్వల సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మారపెల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, మారపెల్లి కట్టయ్య, తడక కుమారస్వామి, డిటి రెడ్డి, లడే రాజకుమార్, మారపెల్లి వరదరాజు, జగన్ పాల్గొన్నారు.

తహసీల్దార్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైద్యం అందుబాటులో ఉండాలి

డీఎంహెచ్ వో డాక్టర్ మధుసూదన్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మారుమూల మండలమైన పలిమేల మండలంలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ వో డాక్టర్ మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య వైద్య కేంద్రాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్పిరేషన్ బ్లాక్ లో ఉన్న పలిమెల మండలంలో నాలుగు వారాల్లో గర్భిణుల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు, చిన్నపిల్లలకు రోగనిరోధక టీకాలు, మధుమేహం, రక్తపోటు, క్షయ, మలేరియా, డెంగ్యూ, సీజనల్ వ్యాధుల వివరాలు నమోదు చేసి ఆన్ లైన్ లో చేర్చాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ మౌనిక , డాక్టర్ జగదీష్ ఖన్నా, డాక్టర్ విజయకుమార్ పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్

- ఫ్యూచర్ స్టేట్ గా అభివృద్ధి చేస్తున్నాం
- దేశాభివృద్ధిలో రాష్ట్రం కీలక భూమిక
- రుణాన్ని రీస్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి
- రాష్ట్రాల పన్నుల వాటాను 41 నుంచి 50 శాతానికి పెంచాలి
- 16వ ఆర్థిక సంఘం భేటీలో సీఎం రేవంత్ సూచన

సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాల్గొన్న మంత్రులు, అధికారులు

అక్షరదర్బార్, హైదరాబాద్ : దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని, దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. హైదరాబాద్లోని ప్రజాభవన్లో నిర్వహించిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారీ రుణభారం తెలంగాణకు భారంగా మారిందని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణభారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందని, ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్ బడ్జెట్ రుణాలు ఉన్నాయని గుర్తు చేశారు. పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని అన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సాయంచేయండి..

రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు తమకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం రేవంత్ కోరారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని లేదా తమకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని వేడుకున్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరఫున ఈ డిమాండ్ను ముందు ఉంచుతున్నామని రేవంత్ పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

అత్యంత విషమం..

- వెంటిలేటర్ పైనే సీతారాం ఏచూరికి చికిత్స
- సీపీఎం పొలిట్ బ్యూరో ప్రకటన

అక్షరదర్బార్, న్యూఢిల్లీ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు పార్టీ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈమేరకు ఆయనకు వెంటిలేటర్పై చికిత్స అందిస్తున్నారు ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు. శ్వాసకోస ఇన్ఫెక్షన్కు చికిత్స తీసుకుంటున్న ఏచూరిని వైద్యుల బృందం నిశితంగా పరిశీలిస్తోందని సీపీఎం పొలిట్ బ్యూరో తెలిపింది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో ఆగస్టు 19న సీతారాం ఏచూరి ఎయిమ్స్లో చేరారు. అప్పటినుంచి అక్కడే చికిత్స తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయన పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో వైద్యుల నిర్ణయం మేరకు వెంటిలేటర్ అమర్చారు. అనంతరం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, చికిత్సకు ఆయన సానుకూలంగా స్పందిస్తున్నట్లు పార్టీ వెల్లడిరచింది. అయితే మళ్లీ ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించినట్లు పార్టీ వెల్లడించింది.

సీఎంకు చెక్కును అందజేస్తున్న రఘురాంరెడ్డి

హైదరాబాద్ రేస్ క్లబ్ దాతృత్వం

- వరద బాధితులకు రూ. 2 కోట్ల విరాళం
- సీఎం రేవంత్ రెడ్డికి చెక్కు అందజేసిన రేస్ క్లబ్ డైరెక్టర్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదలకు అనేకమంది ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో వరుణుడు బీభత్సం సృష్టించాడు. ఈక్రమంలో ఖమ్మం వరద బాధితులను ఆదుకునేందుకు హైదరాబాద్ రేస్ క్లబ్ ముందుకొచ్చింది. తనవంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 2 కోట్లను విరాళంగా అందజేసింది. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని ముఖ్యమంత్రి నివాసంలో రూ.2 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రేస్ క్లబ్ డైరెక్టర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి, మరో డైరెక్టర్ నర్సింహారెడ్డి అందజేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్చ, నర్సంపేట: మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన మస్తాన్ బి మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గుగులోతు శ్రీను, బండారి రమేష్, క్లస్టర్ ఇంచార్జి మోటూరి రవి, మాజీ ఉప సర్పంచ్ ఎర్రం లింగయ్య, మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య, మండల ఉప అధ్యక్షుడు అల్లి రవి, చుండు ప్రశాంత్, కొంగరి సుబ్బరావు, పత్రి కుమారస్వామి, చుండు లక్ష్మయ్య, బిక్కి వెంకటేశ్వర్లు, చుండు నవీన్, పెండ్యాల శ్రీను, కోర్ర వాగ్య, బానోతు స్వామి, బానోతు పంతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు: బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తల్లి సుంచు సోమక్క అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడంతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, హనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మెరుగు మల్లేశం గౌడ్, చెవిటి సధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట అశోక్, నాయకులు ధరావత్ సోమన్న, రావుల కిషన్ రెడ్డి, వల్లపు మల్లయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండొద్దు

- జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేయండి
- అధికారులు నిబద్ధతతో పనిచేయాలి
- మానుకోట శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్

అక్షర దర్బార్,కేసముద్రం : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాలలో త్రాగునీరు, విద్యుత్ సమస్యలు ఉండొద్దని మానుకోట శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయని దీంతో జిల్లాలో భారీ నష్టం జరిగిందని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నష్టపోయిన పంటల వివరాలను నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, ఎంపీడీవో ఉదయశ్రీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

అక్షర దర్బార్, పరకాల : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన జెడ్పీహెచ్ఎస్ నడికూడ ప్రధానోపాధ్యాయులు కే.హనుమంత రావు, టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘం అవార్డు పొందిన నడికూడ జెడ్పీ పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శివకుమార్ ను మంగళవారం సన్మానించారు. ముఖ్య అతిథులుగా హాజరైన తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్ అవార్డు గ్రహీతలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్రవంతి, ప్రైమరీ స్కూలు హెచ్ఎం కృపమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ , జయ, సుమలత, శ్రవణ్ కుమార్ , శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి , సుభాని, కుమార స్వామి,రాజు అటెండర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తహసీల్దార్

పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి..

అక్షర దర్బార్, పరకాల: పరకాల, నడికూడ మండలాల్లో వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలైన డాక్టర్ వీరన్న, శ్రావణ్ హరి, అశ్విని, పరకాల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వంగ రవీందర్ పరకాల వ్యవసాయ అధికారి సోమరాతి శ్రీనివాస్, నడికూడ వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ విస్తరణ అధికారులు రజాక్ ,రాకేష్, రామకృష్ణ , రైతులు శ్రీపతి చేరాలు లక్ష్మణ్ చారి, సతీష్ ఇతర రైతులు వరి పత్తి, మిర్చి పంటల క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వరి ,పత్తి ,మిర్చి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు.

ఆక్రమణల అశోక్ బాబు!

- కేయూ భూములు కబ్జా చేశాడని అసిస్టెంట్ రిజిస్ట్రార్‌పై ఫిర్యాదులు
- సర్వే నంబర్ 229లో అక్రమంగా ఇల్లు కట్టుకున్నాడని
- విద్యార్థి సంఘాలతోపాటు అకుట్ బాధ్యుల ఆరోపణలు
- అసిస్టెంట్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలని పలుమార్లు ప్రభుత్వానికి వినతులు
- ల్యాండ్ కమిటీ నుంచి ఏఆర్‌ను తొలగించిన పాలకమండలి..
- భూ కబ్జాదారులకు మద్దతు పలుకుతున్నారని అప్పటి వీసీపై కూడా ఫిర్యాదులు
- ఉన్నతాధికారుల ఆదేశాలతో రంగంలోకి విజిలెన్స్ అధికారులు
- రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో భూముల పరిశీలన
- విజిలెన్స్ రాకతో భూఆక్రమణదారుల గుండెల్లో గుబులు

అక్షరదర్బార్, హనుమకొండ: కాకతీయ యూనివర్సిటీ భూములను చెరబట్టిన కబ్జాదారుల గుండెల్లో గుబులు మొదలయింది. కేయూలో భూఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ తోపాటు రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగం అధికారులు కేయూ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్సిటీకి సర్వే నెంబర్ 229లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబుతోపాటు మరి కొందరు ఇండ్లు కట్టుకొని భూకబ్జాలకు పాల్పడుతున్నారని గతంలో విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి, కేయూ అధికారులకు ఫిర్యాదు చేశారు. కేయూ టీచర్స్ అసోసియేషన్ (అకుట్) బాధ్యులు కూడా కేయూ భూములు కాపాడాలని, భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి వీసీ వాకాటి కరుణకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏఆర్ అశోక్ బాబును కేయూ నుండి ఆర్ట్స్ కాలేజీకి బదిలీ చేశారు. ఈక్రమంలోనే విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ రాకేశ్ ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 229పై అధికారులు విచారణ జరిపారు. మొత్తం ఏడు సర్వే నెంబర్లపై ఫిర్యాదులు అందాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు యూనివర్సిటీ భూములపై విచారణ చేపట్టామని అధికారులు తెలిపారు. ఇంకా సర్వేనెంబర్ 214 లో కూడా విచారణ చేయాల్సి ఉందని వెల్లడించారు. కొద్ది రోజుల కింద రెవెన్యూ అధికారులు 413, 414 సర్వే నెంబర్లలో ఉన్న భూమిని పరిశీలించగా, ఈరోజు కేవలం 229 సర్వే నెంబర్‌ను రెవెన్యూ అధికారులతో బాటు విజిలెన్స్ అధికారులు సర్వే చేయడంతో భూకబ్జాదారుల్లో ఆందోళన మొదలయింది.

13 మందికి నోటీసులు ..

గతంలో ల్యాండ్ సర్వే విభాగం వారు సర్వే చేసి కేయూలో భూఆక్రమణలు జరిగాయని రిపోర్టు ఇవ్వగా, ఆ రిపోర్టు ప్రకారం వరంగల్ మున్సిపల్ అధికారులు 13 మందికి నోటీసులు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే. వీరిలో ముగ్గురు కేయూ ఉద్యోగులు ఉండడం గమనార్హం. కేయూ ల్యాండ్ కమిటీ సభ్యుడిగా ఉన్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ బాబును ల్యాండ్ కమిటీ నుంచి పాలకమండలి తొలగించింది. ఆ తర్వాత ల్యాండ్ కమిటీ రిపోర్టును తయారు చేసి అప్పటి వీసీ తాటికొండ రమేష్‌కు సమర్పించారు. ఈ రిపోర్టు పాలకమండలిలో ఆమోదం పొందకుండా మాజీ వీసీ చాలా ప్రయత్నాలు చేశారని ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా భూకబ్జాదారులకు మద్దతు పలుకుతున్నారని వీసీపై కూడా ఫిర్యాదులు వెల్లాయి. గతంలో సర్వే ల్యాండ్ రికార్డు, రెవెన్యూ అధికారులు ఇచ్చిన రిపోర్టుతోపాటు కేయూ ల్యాండ్ కమిటీ రిపోర్టులు తప్పు కానున్నాయా... అదే అధికారులు ఇప్పుడు మళ్ళీ విజిలెన్స్ అధికారుల సమక్షంలో సర్వే చేసి ఎటువంటి రిపోర్టు ఇస్తారో వేచి చూడాల్సి వుంది. భూకబ్జాదారులకు ఇప్పటికయినా శిక్షలు పడతాయా ..? కేయూ భూములకు రక్షణ లభిస్తుందా..? తేలాల్సి వుంది.

మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానిస్తున్న అశోక్, తదితరులు

టీ పీసీసీ చీఫ్ కు అశోక్ శుభాకాంక్షలు

అక్షరదర్బార్, టేకుమట్ల: టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మంగళవారం హైదరాబాద్ లో టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టీపీసీసీ కో ఆర్డినేటర్ మార్క విజయకుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విషాదం..

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి కన్నుమూత

అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస

అక్షరదర్బార్, హైదరాబాద్: మహబూబాబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి కన్నుమూశారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చెన్నైలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారంరాత్రి తుదిశ్వాస విడిచారు. కాసేపట్లో స్వగ్రామం తిమ్మాజిపేట మండలం ఆవంచకు ఆమె పార్థివదేహాన్ని తీసుకురానున్నట్టు సమాచారం. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష్మారెడ్డి జడ్చర్ల నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓటమి చెందిన విషయం తెలిసిందే. శ్వేతారెడ్డి ఆవంచకు సర్పంచ్‌గా సేవలందించారు.

వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభించాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

అక్షరదర్బార్, నర్సంపేట : నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో తరగతులను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏ బ్లాక్, సీ బ్లాక్ భావనాలను, సమకూర్చిన, ఫర్నిచర్, పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల నిర్వహణ, ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది, ఇతర మౌళిక వసతులు, పరికరాలు సమకూర్చుకొని ఈ విద్యా సంవత్సరం నుండి వైద్య తరగతులు, వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ దాస్, డీఆర్డీవో కౌసల్యాదేవి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, టీజీఎం ఐడీసీఈఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఘనంగా ఐలమ్మ 39వ వర్ధంతి

హన్మకొండలోని విగ్రహానికి ప్రజాప్రతినిధులు, అధికారుల ఘన నివాళి

అక్షరదర్బార్, హన్మకొండ: సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ హంటర్ రోడ్డులోని విగ్రహానికి శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారదా దేవితో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తుచేశారు. మహిళా చైతన్యానికి, సాధికారతకు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని అభివర్ణించారు. నాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమనీ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

- తలకొరివి పెట్టిన తమ్ముడి కూతురు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఈ గ్రామానికి చెందిన వృద్ధుడు పసరగొండ పైడయ్య (80) చనిపోయాడు. ఆయనకు కుమారులు, కుమార్తెలు గాని లేరు. అనాథగా మృతి చెందిన పైడయ్యకు ఆయన తమ్ముడి కుమార్తె నూనె తిరుపతమ్మ మంగళవారం తలకొరివి పెట్టిన ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. అంత్యక్రియల నిర్వహణకు స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి ఆర్థిక సహాయం అందించారు.